# ★ హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ) అవతరణ ఉద్దేశం, కాలానికి సంస్కర్త అవసరం
# ✧ మధ్య తూర్పులో యుద్ధ పరిస్థితుల దృష్ట్యా మరల దుఆల పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 24.11.2023 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ۔ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ○ بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ○ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ○ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ○ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ○ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ نَسۡتَعِيۡنُ○ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ○ صِرَاطَ الَّذِيۡنَ أَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ○

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠానానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రవచించిరి.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం తమ రచనలు, తమ ఉపదేశాలలో అనేక చోట్ల తమ అవతరణ ఉద్దేశం, ఈ కాలంలో ఎవరో ఒక సంస్కర్త రావలసిన అవసరంను ప్రస్తావించారు. వాస్తవానికి కాలానికి అవసరమున్నప్పుడే వారు అల్లాహ్ తఆలా తరపున రావడం జరిగిందని నిరూపించారు. అల్లాహ్ తఆలా సున్నత్ (పద్ధతి), మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారమే అవతరించారు. ఈ విషయంను వారిట్లు తెలిపిరి.

అందరికి స్పష్టంగా తెలుపుటకు నేనీ విషయంను వ్యక్తపరుస్తున్నాను. అల్లాహ్ తఆలా ఈ కాలంను చీకటిమయంగా పొంది, నిర్లక్ష్యం, అవిశ్వాసం, అన్యారాధనలో ప్రపంచం లీనమైనట్లు చూసి, సత్యం, నిష్టాపరత, నిజాయితిని అంతమగుతున్నట్లు చూసి మరల ప్రపంచంలో విద్య, ఆచరణ, సత్ప్రవర్తన, విశ్వాస సత్యంను స్థాపించుటకు, తత్వం, ప్రకృతి, అన్యారాధన, నాస్తిక రూపంలోలిస్లాంనకు, ఈ దైవ ద్వారమునకు నష్టం కలిగించుటకు దాడి చేస్తున్న ప్రజల నుండి రక్షించుటకు నన్ను పంపాడు. కావున ఓ సత్యాన్వేషులారా! చూడండి! ఇస్లాం కొరకు ఆకాశ సహాయం అవసరమున్న కాలం ఇది కాదా! 13వ శతాబ్దం అయిన గత శతాబ్దంలో ఇస్లాంకు ఎదురైన బాధలు ఎటువంటివో, దుర్మార్గము వ్యాపించినందుకు ఎటువంటి భరించలేని గాయాలు మనకు తగిలినవో మీకు నిరూపితం కాలేదా! ఎటువంటి ఆపదలు ఇస్లాంను చుట్టుముట్టినవో మీకు తెలియలేదా! ఎంత మంది ఇస్లాంను వీడినారో, ఎంత మంది క్రైస్తవులలో చేరినారో, ఎంత మంది నాస్తికులుగా, ప్రకృతి ప్రియులు (నేచరీలు)గా మారినారో, ఎంత వరకు అన్యారాధన, దుచారము దైవ ఏకత్వం సున్నత్ స్థానంను ఆక్రమించిందో, ఇస్లాంను రద్దు చేస్తూ ఎన్ని పుస్తకాలు రచించబడినవో, ప్రపంచంలో ప్రచురించబడినవో మీకు తెలియలేదా! బయటి దాడులను ఎదురించుటకు ఈ శతాబ్ది ఆరంభంలో అల్లాహ్ తఆలా తరపున తప్పక ఒకరు రావసలిన అవసరం లేదా! తప్పక అవసరమున్నచో మీరు ఉద్దేశపూర్వకంగా దైవ అనుగ్రహంను రద్దు చేయకండి. ఈ శతాబ్దం అవసరాల దృష్ట్యా ఈ శతాబ్దంలో రావలసిన వ్యక్తిని విస్మరించకండి. ఎందుకనగా

ఆరంభం నుండే పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతని గురించి సమాచారమందించెను.

అవతరించవలసిన వ్యక్తి సత్యంను పరీక్షించు ప్రమాణంను తెలుపుతు వారు (అ) ఇట్లనిరి.

ఒకరు సత్యవంతులగుటకు ఏదేని ఒక ఆకాశ గ్రంథంలో స్పష్టమైన వార్త వ్రాసి ఉండుట తప్పనిసరి కాదు. ఈ షరతు అనివార్యమైనచో ఏ ప్రవక్త సత్యం రుజువు కాదు. వాస్తవమేమనగా ఒక వ్యక్తి ప్రవక్తుత్వ ప్రకటన సందర్భమున ఆ కాలపు అవసరంను అన్నిటికంటే మొదట చూడబడును. నిర్ణీత కాలములో అతడు అవతరించాడా లేదా అని కూడ చూడబడును. అనంతరం అల్లాహ్ తఆలా అతనికి సహకరించిందా లేదా అని కూడ చూడబడును. ఇలాగే శత్రువులు ఎటువంటి విమర్శలను లేవనెత్తారో ఆయా విమర్శలకు పూర్తిగా సమాధానాలు ఇవ్వబడినవా లేదా అని కూడ చూడబడును.

ఈ విషయాలన్ని పూర్తి అయినప్పుడు అతడు సత్యవంతుడని నమ్మబడును, లేనిచో అసత్యుడగును. ఇప్పుడు ఇస్లామీయ అంతర్గత విభేదాలను దూరము చేయుటకు, బయటి దాడుల నుండి ఇస్లాంను రక్షించుటకు, ప్రపంచం నుండి కనుమరుగైన ఆధ్యాత్మికతను మరల స్థాపించుటకు నిస్సందేహంగా ఒక ఆకాశ సంస్కర్త అవసరమున్నాడు. అతడు మరల నమ్మకంను ప్రసాదించి విశ్వాస పునాదులకు నీరందించును, ఈ విధంగా దుష్టత్వము, పాపము నుండి విడిపించి పుణ్యము, సన్మార్గము వైపు నడిపించుము. కావున సరిగ్గా నిర్ణీత సమయంలో నేను రావడం ఎంత స్పష్టమైన విషయమనగా అసూయపరుడు తప్ప మరెవ్వరు నిరాకరించలేరని నేను భావిస్తున్నాను. చూడవలసిన రెండవ నిబంధన ఏమనగా సందేశహరులు నియమించిన సమయంలో అవతరించాడో లేదో. నేను అవతరించడంతో ఈ నిబంధన కూడ పూర్తి అయినది. ఎందకనగా 6వ వెయ్యి (సం॥) ముగుస్తున్నప్పుడు ఆ మసీహ్ మౌఊద్ అవతరించునని సందేశహరులు భవిష్యవాణి చేసి ఉండిరి. చంద్రమాన కాలం ప్రకారం ఆదమ్ నుండి గణించబడుతున్న వెయ్యి సం॥లు పూర్తి అయి చాలా కాలమైంది. సూర్యకాలమాన ప్రకారం 6వ వెయ్యి సం॥లు పూర్తి కావస్తున్నవి. ధర్మంను పునరుద్ధరించుటకు ప్రతి శతాబ్దం ఆరంభంలో ఒక ముజద్దిద్ (సంస్కర్త) అవతరించునని మన పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపి వార్తనందించిరి. ఈ శతాబ్దంలోని 21 సం॥లు గడిచినవి, 22వ సం॥ గడుస్తున్నది. కావున సంస్కర్త అవతరించినట్లు ఇది సంకేతం కాదా!

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇతరులు నమ్మినా నమ్మక పోయినా, మన వ్యతిరేకులు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం సత్యంను ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా ఇస్లాం నావను రక్షించుటకు ఇస్లాంలో ఒక మహ్దీ, సంస్కర్త అవసరమున్నాడని వీరు స్వయంగా ప్రకటిస్తున్నారు.

కాని అవతరించువాడిని, భవిష్యవాణీల ప్రకారం వచ్చినవాడిని, కాలానుగుణంగా అవతరించిన వాడిని విశ్వసించుటకు సిద్ధంగా లేరు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం కేవలం ప్రకటనలు మాత్రమే చేయలేదు. తన ప్రకటనలతో పాటు అనన్య సంకేతములను ప్రదర్శించారు. ఒక చోట వారు అలైహిస్సలాం ఇట్లనిరి. నేటికి 23 సం॥ల క్రితం నాటి పుస్తకం బరాహీనె అహ్మదియ్యాలో భవిష్యవాణి గలదు. అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను. ఈ సంస్థను అంతమొందించుటకు ప్రజలు ప్రయత్నింతురు, ప్రతి కుట్రకు తెర లేపుదురు. కాని నేను ఈ సంస్థను పెంచుతాను, పూర్తి చేస్తాను. అదో సైన్యంగా

మారును, ప్రళయ దినం వరకు వారు విజయులుగా ఉంటారు. నేను నీ పేరుకు ప్రపంచ నలు మూలల వరకు ఖ్యాతినందింతును, తండోపతండాలుగా ప్రజలు దూరము నుండి వత్తురు, అన్ని చోట్ల నుండి ఆర్థిక సహాయమందును, ఈ సన్నాహాలు ఆకాశమున జరుగుతున్నందున గృహాలను విశాలం చేసుకోండి.

ఇప్పుడు చూడండి! ఈ భవిష్యవాణి ఎప్పటిదో, నేడు పూర్తి అయినది. కండ్లున్నవారు వాటిని చూస్తున్నారు. కాని అంధుల దృష్టిలో ఇప్పటికి ఎలాంటి సంకేతము వెలువడలేదు.

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. నేడు కూడ అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధి, లక్షలాది మంది జమాఅత్‌లో ప్రవేశిండం, త్యాగాలలో ముందుకు వెళ్లుట వారి సత్యానికి సాక్ష్యం.

వారి (అ) సందేశమందని దేశము, వారి (అ) సందేశం వలన సత్యవంతులకు ఇస్లాం వైపు శ్రద్ధ కలుగని ప్రాంతం నేడు ప్రపంచంలో లేదు. కొన్ని చోట్ల అల్లాహ్ తఆలా స్వయాన ప్రజలకు మార్గదర్శకం అందించిన సంఘటనలు గలవు, తద్వారా వారు జమాఅత్‌లో ప్రవేశించారు. విరోధులు వ్యతిరేకించినను జమాఅత్ సభ్యుల విశ్వాసంను అల్లాహ్ తఆలా దృఢపర్చినాడు, ఇప్పటికి దృఢపరుస్తున్నాడు. నేడు కూడ మనం చూస్తున్న దైవ సహాయాల దృశ్యాలు ఒక అహ్మదీ విశ్వాసాన్ని దృఢపర్చుటకు కారణమవుతున్నాయి.

దీని తర్వాత హుజూరె అన్వర్ ప్రపంచవ్యాప్త సత్యవంతులు సత్యం, విశ్వాసం, నమ్మకంలో ప్రగతి చెందు వివిధ సంఘటనలను ప్రస్తావించారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఎలా ప్రజల హృదాయాలను ఇస్లాం, హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం వైపు మళ్లిస్తున్నాడు. ఒకప్పుడు క్రైస్తవులు తమ జెండాను ప్రపంచంలో ఎగురవేస్తామని మాట్లాడుతుండిరి. కాని ఇప్పుడు క్రైస్తవులు హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకం నీడన చేరుతున్నారు. ఇదంతా చూసినను నామమాత్రపు ధార్మిక గుత్తేదారులకు గుణపాఠం కలుగడం లేనందున వారి సమస్యను అల్లాహ్ తఆలా చూసుకొనును. ఇస్లాం సందేశంను ప్రపంచ నలు మూలల వరకు వ్యాపింపజేయుటకు అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ద్వారా, అహ్మదియ్య జమాఅత్ ద్వారా చేయిస్తున్న పని వ్యాపించును, ఫలించును, పెరుగును. ఇన్షాఅల్లాహ్. ఈ దైవ యజ్ఞంను ఎవరు ఆపలేరు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ప్రకటనను నమ్మడం మాత్రమే సరిపోదని ప్రతి అహ్మదీ అర్థం చేసుకోవలెను. అల్లాహ్ తఆలా పంపిన బోధనకు నిజమైన ఆదర్శంగా ఉండేటట్లు మనలో పవిత్ర మార్పు కల్పించుకోవలెను, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్‌ను పాటించే ఆచరణాత్మక దృశ్యం కావలెను. ఇలా చేసినప్పుడే మనం అల్లాహ్ తఆలా శుభములకు వారసులగుదుము. అల్లాహ్ తఆలా మనందరిని ఇందుకు అనుగ్రహించుగాక!

పాలస్తీనా పీడిత ముస్లింల కొరకు దుఆలు చేయాలని హుజూరె అన్వర్ ఇట్లు పిలుపునిచ్చిరి. పాలస్తీనీయుల కొరకు కూడ దుఆలు చేయండి, వారిపై జరుగుతున్న దౌర్జన్యం నుండి అల్లాహ్ తఆలా వారికి విముక్తి కలిగించుగాక!

అత్యవసర సరుకులను అందించుటకు ఇప్పుడు కొన్ని రోజుల వరకు కాల్పుల విరమణ జరుగును.

(అనగా యుద్ధం ఆపబడునని) అంటున్నారు. కాని దీని తర్వాత ఏమి జరుగును! సహాయమందించి మరల చంపుతారా! ఇజ్రాయిల్ ప్రభుత్వ ఉద్దేశాలు మాత్రం చాలా భయంకరంగా కనిపిస్తున్నాయి. ఎందుకనగా ఈ కాల్పుల విరమణ తర్వాత తక్షణమే యుద్ధం ప్రారంభించనిచో నేను ప్రభుత్వం నుండి వైదొలుగుతానని వారి ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుడు ఒకడు నిన్న, మొన్న ఒక ప్రకటన చేశాడు. వారి ఆలోచనలు ఇట్లున్నవి.

పెద్ద శక్తులు సానుభూతి విషయాలు మాట్లాడుతుంటాయి. కాని న్యాయం చేయుటకు సంకల్పించవు, వీరు ఈ విషయంలో గంభీరంగా లేనే లేరు. వారికి తెలియదు, (యుద్ధం) అక్కడి వరకే పరిమితముండునని భావిస్తున్నారు. ఈ యుద్ధం కేవలం ఆయా ప్రాంతాలకే పరిమితం కాక బయటికి వచ్చునని, వారి దేశాల వరకు కూడ వ్యాపించునని వారిలోని వివేకులు వెల్లడిస్తున్నారు.

ముస్లిం ప్రభుత్వాలు కొంచెం మాట్లాడం మొదలు పెట్టాయి. ముస్లింల మాట ఒక్కటి కావాలని సఊది రాజు అన్నట్లు వినబడెను. కాని ఇందుకు పటిష్టంగా కృషి చేసి ఒక్క మాటగా నిలువవలెను. ఈ భావన కలిగినచో ఇది కార్యరూపం దాల్చే విధంగా ప్రయత్నించుటకు అల్లాహ్ తఆలా వారిని అనుగ్రహించు గాక! మొత్తమ్మీద దుఆల వైపు చాలా శ్రద్ధ వహించండి.

ఖుత్బా చివరి భాగంలో హుజూరె అన్వర్ ఐదుగురు మృతుల సద్గుణాలను ప్రస్తావించి, వారి అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి. (1) గౌ॥ అబ్దుస్సలాం ఆరిఫ్ మురబ్బి సిల్సిల (2) గౌ॥ ముహమ్మద్ ఖాసిమ్ కెనడా గారు మాజీ నాయిబ్ నాజిర్ బైతుల్ మాల్ ఖర్చ్ (3) గౌ॥ అబ్దుల్ కరీం ఖుద్సీ గారు, వీరు జమాఅత్‌లో ప్రఖ్యాత కవిగా ఉండిరి. (4) మియాఁ రఫీఖ్ అహ్మద్ గోందల్ గారు. (5) గౌ॥ నసీమా లయీఖ్ అమెరికా గారు, వీరు కీ॥ శే॥ సయ్యద్ లయీఖ్ అహ్మద్ షహీద్ మాడల్ టౌన్ లాహోర్ సతీమణి. మృతులందరి క్షమాపణ, స్థాయి అంతస్థులు పెరగాలని హుజూరె అన్వర్ దుఆ చేసిరి.

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّہْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*